ఘటం.. వైభవం


అలరించిన కళాకారుల వరాహ రూపం ప్రదర్శన

ఎల్.బీ.నగర్/ మలక్‌పేట్ జోన్ పరిధిలో రెండోరోజు నిర్వహించే మహంకాళి అమ్మవారి ఘటం మహోత్సవం ప్రారంభమైంది. సోమవారం సాయంత్రం డప్పు చప్పుళ్ల మధ్య పోతరాజుల విన్యాసాలతో చేసిన నృత్యాలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. చంచల్‌గూడ, మలక్‌పేట్, అక్బర్‌బాగ్, కుర్మగూడ, మాదన్నపేట, మూసారంబాగ్, సైదాబాద్, శ్రద్ధాబాద్ తదితర ప్రాంతాల్లో యువత నృత్యాలు, చిన్నారుల కేరింతలతో ఫలహార బండి ఊరేగింపు కోలాహలంగా సాగింది. - ఎల్.బీ.నగర్/ మలక్‌పేట్ జోన్ బృందం


సాయినగర్‌లో బీజేపీ ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ ఈటల, కార్పొరేటర్


సహారా స్టేట్స్ కాలనీలో.. ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ విఠల్‌రెడ్డి

తొట్టెల ఊరేగింపులో మూసారంబాగ్ కార్పొరేటర్ భాగ్యలక్ష్మి మధుసూదన్‌రెడ్డి



కుర్మగూడలో ఘటం ఎత్తుకున్న గౌతం పోతురాజు


సైదాబాద్‌లో శ్రద్ధాబాద్ మార్కెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..


ఘటం ఊరేగింపులో భారీ విగ్రహం


మాదన్నపేటలో యువకుల సందడి


అక్బర్‌బాగ్‌లో జగన్‌గుప్తా, శ్రీధర్‌రెడ్డి, మహేష్‌కుమార్


సైదాబాద్‌లో ఈటల రాజేందర్, కొత్తకాపు రవీందర్‌రెడ్డి


ఓల్డ్‌మలక్‌పేటలో ఘటాల ఊరేగింపులో పాల్గొన్న ఆలయ కమిటీ ప్రతినిధులు


కరణ్‌బాగ్ మల్లన్న ఆలయంలో భవిష్యవాణి చెబుతున్న దేవణమ్మ


ఊరేగింపులో శ్రద్ధాబాద్ అసోసియేషన్ ప్రతినిధులు


రథంపై దేవతామూర్తుల వేషధారులు

క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

ఎల్‌బీనగర్: వనస్థలిపురం 11 కేవీ హస్తినాపురం ఫీడర్ పరిధిలోని వివిధ కాలనీల్లో చెట్ల నరికివేత కారణంగా మంగళవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటలకు వరకు విద్యుత్ నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. హస్తినాపురం సెంట్రల్, పద్మావతినగర్, షిర్డీ సాయినగర్, వెంకటేశ్వర కాలనీ, లక్ష్మీ నర్సింహపురం, టీఎస్‌ఆర్ కాలనీ, డీఆర్‌డీఎల్ కాలనీ, శ్రీ వెంకటేశ్వర కాలనీ, వెంకటేశ్వర కాలనీ ఫేజ్–1, ఏజీఎల్ కాలనీ, ద్వారకానగర్, టీచర్స్ కాలనీ ఫేజ్–4లో విద్యుత్‌ను నిలిపివేస్తున్నట్లు వారు తెలిపారు.

ఎల్‌బీనగర్ ఏసీపీ శ్రీధర్‌రెడ్డి బదిలీ

నాగోలు: ఎల్‌బీనగర్ డివిజన్ ఏసీపీగా పనిచేస్తున్న శ్రీధర్‌రెడ్డి బదిలీ అయ్యారు. గత రెండున్నర ఏళ్లుగా విధులు నిర్వహిస్తున్న శ్రీధర్‌రెడ్డి అక్కడ నుంచి ప్రభుత్వం బదిలీ చేశారు. అతని స్థానంలో నూతన ఏసీపీగా జానకిరెడ్డికి పోస్టింగ్ ఇచ్చినట్లు పోలీసులు ఉన్నత అధికారులు తెలిపారు. శ్రీధర్‌రెడ్డి ఎల్‌బీనగర్ డివిజన్‌లో ఏసీపీ విధులు నిర్వహిస్తున్న శాంతి భద్రతల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేశాడు.

హ్యాండ్లూమ్, హ్యాండీ క్రాఫ్ట్ మేళాకు స్పందన


దుస్తులు కొనుగోలు చేస్తున్న దృశ్యం

వనస్థలిపురం: వనస్థలిపురంలోని హుడా ఓపెన్ ఆడిటోరియం గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ఆల్ ఇండియా హ్యాండ్లూమ్, హ్యాండీక్రాఫ్ట్ మేళాకు స్పందన లభిస్తోంది. మేళాలో ఏర్పాటు చేసిన దుస్తులు, తదితర ఉత్పత్తుల కొనుగోలుకు స్థానికులు ఆసక్తి చూపిస్తున్నారు. మంగళగిరి, ఉప్పాడ, వెంకటగిరి, భాగల్‌పూర్, డిజైనర్, కాంతావర్క్, హ్యాండ్ బ్లాక్, ప్రింటెడ్, లినెన్, కలంకారీ, బెంగాల్ కాటన్, బనారస్, లక్నోచికాన్ చీరలు, లేడీస్ ఫ్యాన్సీ టాప్స్, డిజైనర్ బ్లౌజ్‌లు, ఖాదీ మెటీరియల్, వన్‌గ్రామ్ గోల్డ్ జ్యూవెలరీ, జైపూర్ బెడ్ షీట్స్, కొండపల్లి బొమ్మలు, హైదరాబాద్ ముత్యాలు, గాజులు, బ్యాగులు తదితర ఉత్పత్తులు తగ్గింపు ధరలకు లభిస్తాయని నిర్వాహకులు అక్బర్ అలీ తెలిపారు.

క్రైం కార్నర్..

కొడుకుపై హత్యాయత్నం చేసిన తండ్రి రిమాండ్

నాగోలు: ఆస్తి తగాదాల్లో కొడుకుపై హత్యాయత్నం చేసిన తండ్రిని రిమాండ్‌కు తరలించారు. ఎల్‌బీనగర్ పోలీసుల వివరాల ప్రకారం .. మాన్సూరాబాద్ సౌత్ ఎండ్ పార్కు సమీపంలో వీకర్ సెక్షన్ కాలనీలో ఉండే దాసరి భిక్షపతికి ఇద్దరు భార్యలు పద్మ, గంగమ్మ. కొంత కాలంగా భిక్షపతి గంగమ్మ వద్దే ఉంటుండటంతో ఆస్తి తగాదాలు తలెత్తినట్లు సమాచారం. దాసరి గంగాధర్ (38) పద్మ కుమారుడు. భిక్షపతి సొంతూరైన సూర్యాపేటలో కొంతస్థలంతో పాటు నగరంలో పలు చోట్లు ప్లాట్లు ఉన్నాయి. 2019లో పెద్ద సమక్షంలో గంగాధర్ సోదరులతో కలిసి సూర్యాపేటలో భిక్షపతికి చెందిన భూమి పంపకాల అనంతరం రిజిస్టర్ చేసుకోగా ఎకరం భూమి మిగిలింది. దీనిపై పద్మ, గంగాధర్ తరచూ భిక్షపతితో గొడవ పడుతున్నారు. సమస్య పరిష్కారం విషయమై ఈ నెల 14న తేదీన మధ్యాహ్నం గంగాధర్ కుల పెద్దలైన కండెల మాగయ్య, గంగయ్యతో కలిసి వీకర్ సెక్షన్ కాలనీలో ఉన్న భిక్షపతి ఇంటికి వెళ్లాడు. తండ్రీ కొడుకుల మధ్య వాగ్వాదం జరిగింది. కోపోద్రిక్తుడైన భిక్షపతి దగ్గరలో ఉన్న ఇనుప రాడ్‌తో గంగాధర్ తలపై కొట్టడంతో అపస్మారక స్థితితోకి వెళ్లాడు. వెంటనే అతడిని ఎల్‌బీనగర్ ఆరెంజ్ హాస్పిటల్‌కు తరలించారు. గంగాధర్ భార్య ప్రత్యూష ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు భిక్షపతిని సోమవారం రిమాండ్‌కు తరలించారు.

ఇద్దరు మద్యం విక్రేతల అరెస్టు

నాగోలు: అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఇద్దరిని అరెస్టు చేసిన ఘటన ఎల్‌బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. బోనాల సందర్భంగా ఎల్‌బీనగర్ పరిధిలో సోమవారం మద్యం షాపులు మూసివేశారు. ఎల్‌బీనగర్ ఎన్టీఆర్‌నగర్, బంజారా కాలనీలో నందగిరి కిష్టమ్మ తన నివాసంలో మద్యం బాటిళ్లను అమ్ముతుంది. సమాచారం అందుకున్న పోలీసులు సోమవారం రాత్రి ఆమె నివాసంపై దాడి చేసి పలు మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని అరెస్టు చేశారు.

నాగోలు పరిధిలో..

నాగోలులోని భరత్ పెట్రోల్ బంక్ పక్కన సవేరా వెనుక వైపు అక్రమ మద్యం విక్రయిస్తున్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు సోమవారం రాత్రి దాడి చేశారు. నువ్వులబండకు చెంది బండ శివ అక్రమంగా మద్యం అమ్ముతూ పట్టుబడటంతో అతడిని అరెస్టు చేసి 39 బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు.

'అనాథ విద్యార్థి వసతి గృహం ఓ దేవాలయం'


విద్యార్థులకు భోజనాలు వడ్డిస్తున్న బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధర్‌రావు

దిల్‌సుఖ్‌నగర్: అనాథ విద్యార్థి గృహం ఓ అద్భుత దేవాలయమని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధర్‌రావు అన్నారు. ఆయన జన్మదిన వేడుకలను నగర బీజేపీ నాయకులు నాగరాజు, గౌతమ్‌రావుల ఆధ్వర్యంలో ఆర్‌కేపురం డివిజన్ చిత్రలేవుట్ కాలనీలోని అనాథ విద్యార్థి గృహంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు విందు భోజనం ఏర్పాటు చేశారు. అనాథ విద్యార్థి గృహంలో విద్యార్థులకు కల్పించిన వసతి, సౌకర్యాలు నగరంలోని వివిధ ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో ప్రవేశాలు కల్పించి వారికి మంచి భవిష్యత్తుకు కృషి చేస్తున్న గృహ కమిటీ అధ్యక్షుడు రాజేష్‌ను ఈ సందర్భంగా అభినందించారు. జాయింట్ సెక్రటరీ శ్రీనివాస్, మహాత్మ , వీబీఐటీ ఇంజినీరింగ్ కళాశాల చైర్మన్ గౌతమ్‌రావు, బీజేపీ లీడర్ నాగరాజు, ఆర్.కే.పురం కార్పొరేటర్ రాధ ధీరజ్‌రెడ్డి, ఐఏఎస్, గ్రూప్స్ కోచింగ్ ప్రభాకర్ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం



ఎల్‌బీనగర్: భవన నిర్మాణ కార్మికులు ఆరోగ్య పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సామాజికి కార్యకర్త భవన శ్రీనివాస్ అన్నారు. సోమవారం గద్దె విజయ్ నేత ఆధ్వర్యంలో బీఎన్‌రెడ్డినగర్‌లోని గాయత్రినగర్‌లో భవన నిర్మాణ తాపీ మేస్త్రి సంఘం ఆవరణలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వైద్య శిబిరంలో కిడ్నీ, గుండె, లివర్, షుగర్ వ్యాధులు, బీపీ, సంబంధించిన టెస్టులు ఉచితంగా ముత్తూట్ ఎంజార్జ్ ఫౌండేషన్ సంస్థ సహకారంతో ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భవన శ్రీనివాస్ మోహన్‌రెడ్డి, కార్పెంటర్ శీను ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గుర్తించి అవగాహన కల్పించారు. శివ నేత, కాజా, దుర్గ ప్రసాద్, శ్యామ్, చలపతి, రాంబాబు, రమేష్‌రెడ్డి పాల్గొన్నారు.

అభినందనలు

వనస్థలిపురం: కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ కో చైర్మన్‌గా నియమించబడిన పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి సామ మహేశ్వర్ రెడ్డి సోమవారం మర్యాదపూర్వకంగా కలసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు చైతన్య, సూర్య, నర్సింహ, హేమంత్, వంశీ ఉన్నారు.



ప్రతి ఒక్కరూ సేవాగుణాన్ని అలవర్చుకోవాలి


నిత్యావసర సరుకులను పంపిణీ చేస్తున్న దృశ్యం

దిల్‌సుఖ్‌నగర్: పేదలకు చేయూతను అందించడంలో యస్.ఆర్.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ముందుంటుందని ట్రస్ట్ చైర్మన్ లయన్ సంతాపూర్ రామచంద్ర రావు అన్నారు. సోమవారం ఎస్ఆర్ఆర్ ట్రస్ట్, వనస్థలి క్రాంతి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్‌కే పురం డివిజన్ చిత్రలేఅవుట్ కాలనీలో పేదలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాంచందర్‌రావు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ సేవాగుణాన్ని అలవర్చుకోవాలని సూచించారు. లయన్స్ క్లబ్ రీజినల్ చైర్మన్ లయన్ సాధు శ్యామ్‌ప్రసాద్, అధ్యక్షుడు వాసుదేవరావు, కార్యదర్శి లక్ష్మి, నారాయణ ట్రస్ట్ సలహాదారులు సరస్వతి, సభ్యులు మదన్‌మోహన్, వంశీకృష్ణ, శోభాదేవి తదితరులు పాల్గొన్నారు.

'కళావైభవం'తో సంప్రదాయ పరిరక్షణ



మలక్‌పేట: నేటి తరం బాలబాలికలను ఉత్తమ పౌరులు, సంఘసేవకులు, ధర్మ పరిరక్షకులుగా తీర్చిదిద్దేందుకు 'కళావైభవం' పేరుతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సూగూరు రమేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఆదివారం సాయంత్రం 7 గంటల నుంచి పిల్లలకు పురాణాల కథలు, పద్యాలు, శ్లోకాలు, మన పండుగల విశేషాలు తెలియజేస్తున్నామన్నారు. పిల్లలకు వారికి వచ్చిన శ్లోకాలు, కథలు వేదికపై చెప్పించడమే కాకుండా కొత్త శ్లోకాలు, కథలు, పాటలు నేర్పిస్తామన్నారు. పిల్లల్లో మరింత ప్రతిభను మెరుగు పరిచేందుకు తగిన ప్రోత్సాహం అందిస్తున్నామన్నారు. ఆదివారం జరిగిన బోనాల పండుగ విశిష్టతను దేవాలయ కమిటీ సభ్యురాలు పారిజాతరెడ్డి పిల్లలకు వివరించారు. అర్చకులు కాసుల చంద్రశేఖరశర్మ, మంగళగిరి శ్రీనివాసాచార్యులు, కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణకు సీసీ కెమెరాలు దోహదం


జైపురికాలనీలో సీసీ కెమెరాలు ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

నాగోలు: శాంతి భద్రతల పరిరక్షణకు సీసీ కెమెరాలు దోహదపడుతాయని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. సోమవారం జైపూరి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జైపురికాలనీలో సీసీ కెమెరాల ఏర్పాటుతో కాలనీలో అసాంఘిక కార్యకలాపాల నివారణకు, మహిళల రక్షణకు సీసీ కెమెరాలు ఏర్పాటు రక్షణ ఇస్తుందన్నారు. కాలనీవాసులంతా కలిసి ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం సంతోషించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చింతల అరుణ, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు అనంతుల రాజిరెడ్డి, నాగోలు డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చిరంజీవి, రామకృష్ణారెడ్డి, జంగయ్య, రవి, రమేష్, శిల్పారెడ్డి, శంకర్ వెంకటరమణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఘనంగా మహా సహస్ర ఘటాభిషేకం

వనస్థలిపురం: వనస్థలిపురం ఫేజ్–1లోని భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి దేవాలయంలో సోమవారం అమావాస్యను పురస్కరించుకుని స్వామి వారికి మహా సహస్ర ఘటాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్, ఎం.ఎస్.కుమార్, దిలీప్ రాజన్, నరేందర్, పురుషోత్తం, వెంకటేష్, శీనయ్య పాల్గొన్నారు.


పూజలో పాల్గొన్న రామ్మోహన్‌గౌడ్

6న ప్రసన్న మహంకాళి అమ్మవారి బోనాలు


సమావేశంలో ప్రకాష్‌గౌడ్, నాగేశ్వర్‌రావు తదితరులు

నాగోలు: కొత్తపేట ప్రసన్న మహంకాళి అమ్మవారి బోనాల జాతర ఆగస్టు 6న నిర్వహించనున్నట్లు ఆలయ ట్రస్ట్ చైర్మన్ వజీర్ ప్రకాష్‌గౌడ్ తెలియజేశారు. సోమవారం ఆలయ ప్రాంగణంలో బోనాల జాతర గురించి జరిగిన సమావేశంలో కొత్తపేట గ్రామ పెద్దలు అందరూ కలిసి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. గౌడ కులస్తులు నిర్వహించుకునే కాటమయ్య బోనాలు ఆగస్టు 3న గురువారం జరుపనున్నట్లు తెలియజేశారు. ఈ సమావేశంలో గ్రామ పెద్దలు లింగాల నాగేశ్వరరావు, వెంకటేష్‌గుప్తా, తోట శ్రీనివాస్‌యాదవ్, ఇందిరాల తులసిగౌడ్, శశి పటేల్, లింగాల రవి, కొమ్ము బాల నరసింహ, బొడ్డుపల్లి రాములు, నర్సింగ్ గౌడ్, కిషోర్ గౌడ్ పాల్గొన్నారు.

క్రైస్తవుల సమస్యల పరిష్కారానికి కృషి


ఎమ్మెల్యే బలాలను సన్మానిస్తున్న పాస్టర్లు, క్రైస్తవ సంఘాలు

మలక్‌పేట: క్రైస్తవుల సమస్యల పరిష్కరించడానికి శాయశక్తుల కృషి చేస్తానని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల అన్నారు. ఈస్ట్ హైదరాబాద్ క్రిస్టియన్, ఓల్డ్‌సిటీ, అంబర్‌పేట క్రిస్టియన్ అసోసియేషన్ సభ్యులు సోమవారం కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిశారు. క్రైస్తవులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. క్రైస్తవులకు బరియల్ గ్రౌండ్ లేకపోవడంతో అంతిమ సంస్కారాలు చేసేందుకు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. బరియల్ గ్రౌండ్‌కు స్థలం ఇప్పించాలని కోరారు. క్రైస్తవులకు కమ్యూనిటీహాల్ ఏర్పాటు చేయడంతో పాటు పాస్టర్లకు మ్యారేజ్ లైసెన్స్ విషయంలో సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన ఆయన ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. బిషప్ తిమోతి కొల్లబత్తుల, రెవరెండ్ మెన్నోజోయల్, ఈస్ట్ హైదరాబాద్ క్రిస్టియన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సాల్మన్‌రాజ్, చర్చి పాస్టర్లు, పెద్దలున్నారు.